

7 లో..

కోదండరాముని సన్నిధిలో ముక్కోటి వైభవం


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 31 డిసెంబర్ 2025 పేజీలు : 14


నేడు మిర్యాలగూడలో

## సంగీత విభావరి

**మిర్యాలగూడ,డిసెంబర్ 30, ( ప్రజాజ్యోతి ) :**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ సాయి స్విమ్మింగ్ పూల్ ఓపెన్ ఆడిటోరియంలో శ్రీ దుర్గా ఆర్ట్స్ మిర్యాలగూడ సమర్పణలో స్వరలహరి సంగీత విభావరిని ఈనెల 31,బుధవారం రాత్రి 6 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు శ్రీ దుర్గా ఆర్ట్స్ కళా సంస్థ నిర్వాహకులు రమణ కుమార్ దాసరాజు తెలిపారు. తెలుగు చిత్రాలలోని కొత్త, పాత పాటలను గాయనీ గాయకులు 6 గంటల పాటు ఆలపిస్తారని గుంటూరు, హైదరాబాద్, నాగార్జునసాగర్, మిర్యాలగూడ మొదలగు వివిధ ప్రాంతాల నుండి గాయనీ, గాయకులు డాక్టర్ పసుపులేటి సుజాత, శైలజ, సరస్వతి, పరమేశ్వరి, ఊర్మిళ, కందుకూరి సుదర్శన్, పున్నారావు, శ్రీనివాస చారి, శివకోటిశేఖర్, ఆర్. వి ప్రతాప్, మొదలైన గాయని గాయకులు పాల్గొనిఅలరించనున్నారన్నారు. ఈ సంగీత విభావరికి ఎలాంటి ప్రవేశ రుసుముచెల్లించనవసరం లేదని ఉచితమని అందరూ పాల్గొనవచ్చని రమణ తెలిపారు.



### సూర్యాపేట జిల్లాలో ఖరీఫ్ ధాన్యం

# కొనుగోళ్లు పూర్తి

- 327579.280 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):**

**ఈ సంవత్సరం ఖరీఫ్ ధాన్యం సేకరణలో భాగంగా సూర్యాపేట జిల్లాలో 62887 మంది రైతుల నుండి 327579.280 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ 2025-26 ఖరీఫ్ సీజన్ లో ధాన్యం సేకరణకు గాను జిల్లా వ్యాప్తంగా ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు,మెప్మా, ఏఫ్పీఓల ఆధ్వర్యంలో 348 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.**

జిల్లా వ్యాప్తంగా 62887మంది రైతుల ద్వారా 227320.560 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, 100258 .720 మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం మొత్తం కలిపి 327579.280 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.ఇందుకుగాను రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కింద 782.59 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగిందని, బోనస్ కింద మరో 113.65 కోట్ల రూపాయలు చెల్లిస్తున్నట్లు వెల్లడించారు.జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేసినందుకు గాను సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది,ఎస్ హెచ్ జీ,మెప్మా,పిఏసిఎస్ సిబ్బందిని అభినందించారు.



### సాగర్ తీరాన ముగిసిన

## క్రికెట్ సంబరాలు

- విజేతగా నిలిచిన సాగర్ సూపర్ కింగ్స్
- గంగపుత్ర జట్టుకు రెండో బహుమతి
- వైభవంగా ముగిసిన మత్స్యకారుల క్రికెట్ టోర్నమెంట్
- మత్స్యకారుల ఐక్యతకు క్రీడలే నిదర్శనం,అధ్యక్షుడు రమణ

2



## పనిప్రదేశాల్లో మహిళల రక్షణే ధ్యేయం

అడిషనల్ కలెక్టర్ కె.సీతారామారావు



## దేవలమ్మ నాగారంలో వైభవంగా ఆదిమహా విష్ణు బ్రహ్మోత్సవాలు

- ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తజనం
- అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం



**చౌటుప్పల్, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలోని శ్రీ ఆది మహా విష్ణు దేవాలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకొని స్వామివారి ఉత్తర ద్వార ...మిగతా 2లో

# దేవలమ్మ నాగారంలో వైభవంగా ఆదిమహా విష్ణు బ్రహ్మోత్సవాలు

**- ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తజనం**

**- అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం**

(మొదటి పేజీ తరువాయి)

దర్శనాన్ని భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు.



ఆలయ ప్రాంగణం అంతా "ఓం నమో నారాయణాయ" నామస్మరణలు, జయజయధ్వానాలతో మార్మోగింది. దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో శాంతియుతంగా నిలబడి స్వామివారి కృప పొందారు.

**- ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధుల ప్రత్యేక దర్శనం**

ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త బొక్క భీమ్ రెడ్డి, చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి, ఎమ్మార్వో వీరబాయి, సీఐ మన్మధ కుమార్,



ట్రాఫిక్ సీఐ విజయమోహన్, ఆర్ఐ రామ్ రెడ్డి తదితర అధికారులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాయి.

**- అంగరంగ వైభవంగా ఆదిమహా విష్ణు కళ్యాణ మహోత్సవం**

ఆదిమహా విష్ణు కళ్యాణ మహోత్సవాన్ని ఉదయం 11:30 గంటలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి, పుష్పలత దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక సేవల్లో పాల్గొన్నారు. వేదమంత్రోచ్చారణల నడుమ జరిగిన కళ్యాణ ఘట్టాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు ఉమ్మడి నల్గొండ జిల్లా తో పాటు హైదరాబాద్ ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.



స్వామివారి దర్శనం అనంతరం ప్రసాద స్వీకరణకు భక్తులు క్రమశిక్షణతో క్యూలైన్లలో నిలబడ్డారు. ఆలయ కమిటీ సభ్యులు, వాలంటీర్లు భక్తులకు సహకారం అందించి ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించారు.

**- ఆధ్యాత్మిక శోభతో కళకళలాడిన ఆలయ ప్రాంగణం**

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలంకరణతో ముస్తాబు చేయగా, భక్తి వాతావరణం ఉట్టిపడింది. స్వామివారి అనుగ్రహంతో భక్తుల జీవితాల్లో సుఖసంతోషాలు కలగాలని ఆలయ పండితులు ఆకాంక్షించారు.

# సాగర్ తీరాన ముగిసిన క్రికెట్ సంబరాలు

**విజేతగా నిలిచిన సాగర్ సూపర్ కింగ్స్**

**గంగపుత్ర జట్టుకు రెండో బహుమతి**

**వైభవంగా ముగిసిన మత్స్యకారుల క్రికెట్ టోర్నమెంట్**

**మత్స్యకారుల ఐక్యతకు క్రీడలే నిదర్శనం,అధ్యక్షుడు రమణ**

**నాగార్జున సాగర్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా అత్యంత వైభవంగా సాగిన క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం నాటితో ఘనంగా ముగిసింది ఈ నెల 26న ప్రారంభమైన ఈ క్రీడా సంబరాలు మత్స్యకార యువతలో







నూతనోత్సాహాన్ని నింపాయి,నేడు జరిగిన హోరాహోరీ ఫైనల్ పోరులో సాగర్ సూపర్ కింగ్స్ జట్టు ఘనవిజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది,?పోటీల ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవంలో మత్స్యకార సంఘం అధ్యక్షుడు రమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన విజేతలకు సంఘం నాయకులతో కలిసి బహుమతులు అందజేశారు,మొదట విజేతగా అద్భుత ప్రదర్శన చేసిన సాగర్ సూపర్ కింగ్స్ జట్టు కెప్టెన్ శివాజీ కి రూ.50,000 నగదు చెక్కు,ట్రోఫీని అందజేశారు.?ద్వితీయ విజేత గ నిలిచిన గంగపుత్ర జట్టు కెప్టెన్ శ్రీను కి రూ.30,000 నగదు ట్రోఫీని బహుమతిని ప్రదానం చేశారు,అలాగే క్రికెట్ టోర్నమెంట్ పూర్తిస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రామకృష్ణ కు ట్రోఫీ,మెడల్ ను అందజేశారు సెమీ ఫైనల్లో తన ఉత్తమ క్రీడ ప్రదర్శన కల్పించిన విజయ్ కు ట్రోఫీ మెడల్ ను అందజేశారు,?ఈ సందర్భంగా అధ్యక్షుడు రమణ మాట్లాడుతూ 26 నుంచి 30 వరకు ఐదు రోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్ మత్స్యకార సోదరుల మధ్య ఐక్యతను, క్రీడా స్ఫూర్తిని చాటిందని కొనియాడారు. వృత్తిపరమైన ఒత్తిడిని మర్చిపోయి యువత పాలుపంచుకోవడం సంతోషదాయకమని,భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు,గెలుపోటముల కంటే, స్నేహపూర్వక వాతావరణంలో పోటీ పడటం ముఖ్యమని ఆయన క్రీడాకారులను అభినందించారు,?చివరి రోజు కావడంతో మైదానం మత్స్యకార కుటుంబాలతో అభిమానులతో కిక్కిరిసిపోయింది,ఫైనల్ మ్యాచ్‌లో ప్రతి ఓవర్‌కు,ప్రతి ఫోర్‌కు ప్రేక్షకులు కేరింతలు కొడుతూ ఆటగాళ్లను ఉత్సాహపరిచారు.టోర్నమెంట్ విజయవంతం కావడానికి సహకరించిన వాలంటీర్లకు,నిర్వాహకులకు టోర్నమెంట్ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు,క్రీడాభిమానులు స్థానిక మత్స్యకార యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పనిప్రదేశాల్లో మహిళల రక్షణే ధ్యేయం

**అడిషనల్ కలెక్టర్ కె.సీతారామారావు**




సూర్యాపేట కలెక్టరేట్,డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):స్త్రీలు పని చేసే ప్రదేశాల్లో గౌరవించడం మన సంప్రదాయమని అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నివారణ,నిషేధం,పరిష్కార చట్టంపై జరిగిన అవగాహన,శిక్షణ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.పని చేసే చోట మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించడం,వారి గౌరవానికి భంగం కలగకుండా చూడటం ప్రతి సంస్థ బాధ్యత అని అన్నారు,ప్రభుత్వ,ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న మహిళలు తమ హక్కుల పట్ల,చట్టాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. 10 మంది కంటే ఎక్కువ సిబ్బంది ఉన్న ప్రతి కార్యాలయంలో తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మహిళలు ఏదైనా వేధింపులకు గురైతే నిర్భయంగా ఫిర్యాదు చేయాలని కోరారు.2013 చట్టం ప్రకారం వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని,మహిళలకు పని ప్రదేశాల్లో ఆత్మగౌరవంతో కూడిన వాతావరణాన్ని అందించడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశమని వివరించారు.తదుపరి పోక్స్ యాక్ట్ -2013 చట్టం కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఈవో శిరీష మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల పట్ల గౌరవంగా ఉండాలని మహిళలను తక్కువగా,చులకనగా చూడటం,సైగలు చేయటం,అసభ్యకరంగా తాకటం,సెల్ ఫోన్ లో అసభ్య మేసెజ్ లు పంపిస్తే ఇబ్బంది పడకుండా మానసికంగా లో లోపల కుమిలిపోకుండా ధైర్యంగా కమిటీ ముందుకు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు.ఆ ఫిర్యాదులను స్వీకరించి రహస్యంగా దర్యాప్తు జరిపించి బాధితులకు న్యాయం చేయటం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి నరసింహారావు, కమిటీ సభ్యులు దయానంద రాణి, శంకర్ నాయక్, జిల్లా ట్రెజరీ అధికారి రవికుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, టీఎన్జీవోస్ జనరల్ సెక్రటరీ దున్న శ్యామ్,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చీకట్లో బాబు నగర్ దారి

**మున్సిపల్ కమిషనర్‌కు వినతి**



**కోదాడ టౌన్, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణం లోని స్థానిక 65వ జాతీయ రహదారి నుంచి బాబు నగర్ వెళ్లే ప్రధాన రహదారిపై గత మూడు నెలలుగా ఎల్ఈడీ దీపాలు వెలగడం లేదు. దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై స్పందించిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు సంగమేశ్వర ప్రసాద్ మంగళవారం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అక్టోబర్‌లోనే ఫిర్యాదు చేసినా మున్సిపల్ యంత్రాంగం పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తామన్న విద్యుత్ శాఖ హామీ కూడా అమలుకు నోచుకోలేదని, తక్షణమే అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగేలా చూడాలని ఆయన కోరారు.

# ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు షూ పంపిణీ చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరాలి : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**




**గుండాల, డిసెంబర్ 30(ప్రజా జ్యోతి):**

గుండాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు నల్లగొండ%-%ఖమ్మం%-%వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న షూలను పంపిణీ చేశారు. తన కూతురు



జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ-విద్యార్థులకు షూలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుండాల ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు షూలు పంపిణీ చేస్తూ, విద్యార్థులు లక్ష్యసాధన కోసం క్రమశిక్షణతో, నిరంతర కృషితో చదువుతూ ఉన్నత స్థాయికి చేరాలని ఆయన సూచించారు. విద్యనే భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి రాము, మండల విద్యాశాఖాధికారి అగ్గి రాములు, కస్తూరిబా బాలికల పాఠశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఉపసర్పంచ్ పందుల రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రజిత, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

# సాయి మందిరంలో ప్రత్యేక పూజలు

**కోదాడ టౌన్, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):**

కోదాడ మండలం సాయి మందిరంలో ముక్కోటి ఏకాదశ పండుగ సందర్భంగా దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలో



మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా భక్తులకు ప్రత్యేకంగా ఉత్తర ద్వారా



దర్శనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాతగా వ్యవహరిస్తూ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు అన్నదాతలను ఘనంగా సన్మానించి మాట్లాడారు. ప్రతి గురువారం సాయి మందిరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని, అన్నదానానికి సహకరిస్తున్న దాత లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒక్కవంతుల అర్చకులు సాయి శర్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లోసృజనాత్మకతను వెలికితీయడానికే గణిత ప్రతిభ పరీక్షలు

**మిర్యాలగూడ, డిసెంబర్ 30,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మంగళవారం తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గణిత ప్రతిభా పరీక్షలను నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దశరథ మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ రేపాల శ్రీనివాస్ లు హాజరయ్యారు. ప్రశ్న పత్రాలనుఆవిష్కరించారు. అనంతరంమాట్లాడుతూ జీవితంలో గణితం వినియోగించని క్షణం ఉండదని, గణితం పై ఆసక్తి పెంచుకుంటే జీవితంలో ఎదురయ్యే సమస్యలను సులువుగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. టీఎంఎఫ్ నాయకులు సైదిరెడ్డి,కొర్ర కృష్ణ కాంత్ నాయక్ లు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రతిభ పరీక్షలునిర్వహిస్తున్నామని,ఈ పరీక్షలువిద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికి మరియు గణితంపై ఆసక్తిని పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులనుగుర్తించడమే పరీక్షల లక్ష్యమన్నారు. ఈ పరీక్షల ద్వారా అత్యంత ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానం జడ్పీహెచ్ఎస్ బకలవాడకు చెందిన కే మేఘన, ద్వితీయ స్థానం జడ్.పి.హెచ్.ఎస్



పెద్దదేవులపల్లికి చెందిన వి. వంశీ, తృతీయ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ యాద్గార్పల్లికి చెందిన నవీన్ కుమార్, తెలుగు మీడియంలో జడ్పీహెచ్ఎస్ అధికారిపల్లి చెందిన జె. శ్రీజ లు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ప్రతిభ పత్రాలు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధర్మానాయక్,దశరథ మెమోరియల్ ఫౌండేషన్ సభ్యులుప్రధానోపాధ్యాయులు పరమేష్, పులి కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, బాలు గణిత ఫోరం నాయకులు శ్రీశైలం, ప్రశాంతి, వెంకన్న, తావూరియా,సంతోష్,అశ్విన్ కుమార్, రవీందర్, రాంబాయి,రాజ్యలక్ష్మి, సుధాకర్,వెంకటేశ్వర్లు, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో వైకుంఠ ఏకాదశి శోభ

**ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు**

**కోదాడ టౌన్, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):**





కోదాడ పట్టణం లో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని వైష్ణవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రధాన రహదారిపై ఉన్న ప్రసిద్ధ శ్రీ కోదండ రామాలయం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. తెల్లవారుజామునే స్వామివారికి విశేష అభిషేకాలు, అలంకరణలు నిర్వహించిన అనంతరం భక్తుల కోసం 'ఉత్తర ద్వార దర్శనం' కల్పించారు. గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు ప్రత్యేక క్యూ లైన్లు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు.

# ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్త సేకరించాలి

### శ్రీనివాసపురం సర్పంచ్ వడ్ల శోభన్ బాబు

**ఆలేరు డిసెంబర్ 30( ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో ప్రతి ఇంటి నుండి ట్రాక్టర్ దార తడి పోడి చెత్తను సేకరించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డులో వెయ్యడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఉన్న అన్ని వార్డుల్లో చెత్త మరియు పిచ్చి మొక్కలు తొలగింపు చేసుకుందామన్నారు. గ్రామ ప్రజలు అందరూ చెత్తను బయట వేయకూడదని మీ ఇంటికి ట్రాక్టర్ వస్తుంది చెత్తను ట్రాక్టర్లు వెయ్యాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామం పరిశుభ్రంగా ఉంచుకోవడానికి గ్రామ ప్రజలందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పోతారం కనకయ్య, కొత్తపల్లి రేణుక, చౌడబోయిన లావణ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, కారోబార్ మహేష్, వి బి కే మంజుల, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ఎస్పీగా భాధ్యతలు స్వీకరించిన అక్షాంశ్ యాదవ్



**భువనగిరి డిసెంబర్ 30**

(ప్రజాజ్యోతి)తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీగా అక్షాంశ్ యాదవ్ మంగళవారం భాద్యతలు స్వీకరించారు. ఇన్ని రోజులు రాచకొండ కమీషనరేట్ పరిధిలో ఉన్న యాదాద్రి భువనగిరి జోన్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా యాదాద్రి భువనగిరి జిల్లాగా ఏర్పాటు అయింది. ఈ మేరకు ఇప్పటి వరకు డీసీపీగా భాధ్యతలు నిర్వర్తించిన అక్షాంశ్ యాదవ్ ఎస్పీగా భాధ్యతలను స్వీకరించారు.

# గుండాల మండలంలో ఘనంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి పూజలు

**గుండాల, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):**



గుండాల మండలంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండలంలోని సీతారాంపురం, సుద్దాల, అనంతారం, వెల్మజాల, పెద్దపాడిశాల, రామారం గ్రామాలతో పాటు గుండాల మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, కళ్యాణోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేణుగోపాల స్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించగా, ఉత్తర ద్వారం ద్వారా అయ్యప్ప స్వాములు, భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో గుండాల గ్రామ ఉపసర్పంచ్ ఆవుల సాయిప్రసాద్, ఓర్స్ ఇంద్రసేన, ఆలయ పూజారి వెంకటరమణ, అనిల్ శర్మ, అండెం మమత, వెంపటి సురేష్, ఉపేంద్ర చారి, బండారి కుమార్, చంద్రగిరి సుధాకర్, యాదయ్య, సుధాకర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. వైకుంఠ ఏకాదశి ఎ పురస్కరించుకొని భక్తులు ఉపవాసాలు పాటిస్తూ ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.

# రైతులకు యూరియా అందుబాటులో ఉంది

### యూరియా సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు లేవు

### మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్

**ఆలేరు డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్ మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎరువుల స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు. ఎరువుల దుకాణాలలో ప్రతీ రోజు యూరియా అమ్మకాలు ఈ పాస్ మిషన్ ద్వారానే జరగాలని, యాసంగి సీజన్ కు సరిపడా యూరియా మరియు ఇతర ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని యూరియా సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేవని తెలియజేశారు. ఆలేరు మండలంలో కో-



ఆపరేటివ్ సొసైటీలు మరియు ప్రైవేటు డీలర్ల దగ్గర మొత్తం 45 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. రైతులు ఎరువులను సిఫార్సు చేసిన మోతాదులో మాత్రమే వాడాలని అధిక మోతాదులో వాడడం వలన పంట పొలాలకు చీడపీడల సమస్య అధికమవుతుందని తెలియజేశారు. పంటకు కావలసిన ఎరువులను ఒకేసారి కాకుండా మూడు దఫాలుగా వేసుకోవడం వల్ల అధిక ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు రైతులు తదితరులు పాల్గొన్నారు

# సర్వేల్ గ్రామ శాఖ బిఆర్ఎస్ కన్వీనర్ గా నలపరాజు స్వామి

### నియామక పత్రం అందజేసిన మండల శాఖ అధ్యక్షుడు నర్రి నరసింహ

### పార్టీ నాయకులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం,**

డిసెంబర్ 30, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామ శాఖ టిఆర్ఎస్ పార్టీ నూతన కన్వీనర్ గా నలపరాజు స్వామిని నియమించారు. మండల శాఖ అధ్యక్షుడు నర్రి నరసింహ నియామక పత్రాన్ని అందజేశారు. అంతకుముందు సర్వేలు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఓడిపోయిన నలపరాజు స్వామి, వార్డు సభ్యులు పార్టీ ముఖ్యులు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ కోసం పంచాయతీ ఎన్నికల్లో కష్టపడిన వారందరినీ శాలువాలతో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సన్మానం చేశారు. అనంతరం జరిగిన గ్రామ శాఖ సమావేశంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం నలపరాజు స్వామిని గ్రామ శాఖ కన్వీనర్ గా నియామకం చేశారు. ఇప్పటివరకు గ్రామ శాఖ అధ్యక్షునిగా పనిచేసిన వీరమల్ల జంగయ్య పార్టీ ఓటమికి నైతిక బాధ్యతను వహిస్తూ స్వయంగా పదవి నుంచి వైదొలుగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్ నలపరాజు స్వామి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ బాధ్యతలను అప్పజెప్పినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వాటిని మరింత పటిష్టవంతం చేస్తానని వివరించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత నట్టల మందు పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి.

కేశవాపురం సర్పంచ్ గోసుల రాజేష్.




నడిగూడెం, డిసెంబర్ 30, ప్రజా జ్యోతి

తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నట్టల మందు పంపిణీని సద్వినియోగం చేసుకోవాలని కేశపురం సర్పంచ్ గోసుల రాజేష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కేశపురం గ్రామంలో వెటర్నరీ వైద్యశాల ఆధ్వర్యంలో గొర్రె లకు,మేకలకు ఉచిత నట్టల మందు కార్యక్రమంను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మేకలలో, గొర్రెలలో నట్టల మందు తాగించటం వలన జీవాలలో అంతర పరాన్న జీవులు నశించి వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ఆరోగ్యంగా ఉంటాయని, శారీరక దృఢత్వం కలిగి జీర్ణకోశ వ్యాధుల నుండి కాపాడుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ రవికుమార్, గోపాలమిత్ర రామకృష్ణ, స్వరూప పశువైద్య సిబ్బంది, పశుకాపరులు పాల్గొన్నారు..

# చీరల పంపిణీ పాల్గొన్న సర్పంచ్ రేణుక కిరణ్ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి

అడ్డగూడూరు డిసెంబర్ 30( ప్రజా జ్యోతి)

అడ్డగూడూరు మండలం చౌల్లరామారం గ్రామ పంచాయతీ వద్ద మంగళవారం చీరల పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ మందుల రేణుక కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని పేద, బడుగు, అర్హులైన మహిళలకు ఈ చీరలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ రేణుక మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాభివృద్ధితో పాటు మహిళా సంక్షేమమే తమ ప్రధాన



లక్ష్యమన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ తోట కృష్ణారెడ్డి వివికే సుజాత, మహిళా అధ్యక్షురాలు స్వప్న, వార్డు సభ్యులు దర్శనల మహేందర్, మాజీ వార్డు సభ్యులు తోట భాస్కర్ రెడ్డి, తోట నవ్య, తోట సోమలక్ష్మి , చింతల మనిషా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి విశ్రాంత ఉద్యోగులు సహకరించాలి

సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

నడిగూడెం,డిసెంబర్ 30, ప్రజా జ్యోతి




నడిగూడెం గ్రామ అభివృద్ధికి విశ్రాంత ఉద్యోగులు సహకరించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు.మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నడిగూడెం మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో మండల విశ్రాంత ఉద్యోగులు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ ను పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని తెలిపారు.ఈ సందర్భంగా సన్మానించిన విశ్రాంత ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ జాయింట్ సెక్రెటరీ గుండు అనంత రాములు, కార్యదర్శి ఎల్ బాలాజీ నాయక్, ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, మండల కార్యవర్గ సభ్యులు తూము వెంకటేశ్వరరావు, దున్న అంజయ్య,వేపూరి రాములు,మామిడి నరసింహారావు,శ్రీమతి పి. విజయమ్మ, సీనియర్ పెన్షనర్లు షేక్ హబీబుద్దీన్, షేక్ ఇబ్రహీం, రణబోతు అప్పిరెడ్డి, యలకా వెంకట్ రెడ్డి,పందిరి వెంకటరెడ్డి, ఏనుగుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన మాతృదేవోభవ అనాధ ఆశ్రమం

దుప్పట్ల పంపిణీలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం,





డిసెంబర్ 30, (ప్రజాజ్యోతి) : మాతృదేవోభవ అనాధాశ్రమం ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లను పంపిణీ చేయడం హర్షనీయమని మండల కాంగ్రెస్ నాయకుడు ఉప్పల లింగస్వామి అన్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కొత్తపేట కాలనీలోని 11 వ వార్డులో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. చలికాలంలో పేదలకు సేవాభావంతో దుప్పట్లను పంపిణీ చేయడం పట్ల ఆశ్రమ నిర్వాకుడు గట్టు గిరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చింతల శైలజ సత్యనారాయణ, నీళ్ల అనిత శంకర్, పట్నం బాలకృష్ణ, బల్గూరి శివ, చిలువేరు రమాదేవి శంకర్, నాయకులు రాచకొండ రమేష్ బాబు, భూపని బలరాం లు, బోయ శంకరయ్య, బొడ్డుపల్లి లోకనాథం, ఈసం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 10 వేల సహాయం చేసిన చలమల కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం,

డిసెంబర్ 30, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామపంచాయతీ మర్రిగూడెం గ్రామంలో మృతి చెందిన ఎల్లంకి కాశమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల కృష్ణారెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. దివంగత నక్సలైట్ ఎల్లంకి మారయ్య తల్లి ఎల్లంకి కాశమ్మ మంగళవారం అనారోగ్యం తో మృతి చెందారు. కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న చలమల కృష్ణారెడ్డి పదివేల రూపాయలను పంపించి వారికి అందజేశారు. కార్యక్రమంలో మల్లారెడ్డిగూడెం సర్వేలు గ్రామాలకు చెందిన పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

తుంగతుర్తి, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి):

మల విసర్జనకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సంగెం గ్రామంలో మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మిడిదొడ్డి వెంకన్న (52) దినసరి కూలీగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం వ్యవసాయ కూలీ నిమిత్తం చౌళ్ళ తండాకు తన గ్రామస్తులు అయినా గుంజ భద్రాద్రి, మారగాని లక్ష్మయ్య తో కలిసి వెళ్ళాడు ఇంటికి తిరిగి రాలేదు, దీంతో మృతుడి వెంట వెళ్లిన వారు మృతుడి కుమారుడైన చంద్రశేఖర్ కు మీ నాన్న మల విసర్జనకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మునిగిపోయాడని మేము కాపాడటానికి ప్రయత్నం చేసిన అప్పటికే మరణించాడని సాయంత్రం 6 గంటలకు ఫోన్ చేసి



చెప్పారని తెలిపారు. ఈ మేరకు తన తండ్రి మరణం పై ఎలాంటి అనుమానం లేదని తెలిపినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియా ఆసుపత్రి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు దక్కించుకున్న జీనియస్ పాటశాల విద్యార్థిని అభినందించిన జాగృతి విద్యాసంస్థల చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి







భువనగిరి,డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి)హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో శనివారం రోజు భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య కళా వైభవంలో జరిగిన కార్య క్రమంలో కూచిపూడి నృత్య కళాకార్యక్రమంలో స్థానిక జీనియస్ పాఠశాలకు చెందిన జి,లక్ష్మి కీర్తన 5వ తరగతి విద్యార్థిని పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బి,స్వర్ణలత మాట్లాడుతూపాఠశాల విద్యార్థిని కూచిపూడి నృత్యంలో అద్భుతమైన ప్రదర్శన ప్రదర్శించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం దక్కించుకోవడం అభి నందనీయమని,తమ పాటశాలకె గర్వ కారణమని అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో విద్యార్థినికి జాగృతి విద్య సంస్థల చైర్మన్ డాక్టర్ బి,సూర్యనారాయణ రెడ్డి నిర్వాహకులు అందజేసిన జ్ఞాపికను మరియు ప్రశంస పత్రమును అందజేసి అభినం దించారు. అదేవిధంగా చైర్మన్ పడాల శ్రీనివాస్ డైరెక్టర్ తోట శ్రీధర్ వైస్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ ఏవో జి రవి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు అభినందించారు

# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలి:సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్



**ప్రజాజ్యోతి (డిసెంబర్ 30):**

బీబీనగర్ మండలం కేంద్రంలోని ఈరోజు కిడ్స్ కింగ్ డాం గ్రామర్ హై స్కూల్ దగ్గర ప్రమాదంకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి ఎక్కడైతే అనువుగా ఉంటుందో చూసి ఆ ప్రదేశంలో వేయాల్సిందిగా గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, విద్యుత్ శాఖ అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మంగ అశోక్, కట్ట వినోద్, సోమశివ, నెల్లుట్ల శ్రీశైలం, బుర్రి సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు ఆకుల రవీందర్, కాసుల మహేష్ గౌడ్, పంజాల సదానంద్ గౌడ్, యూత్ కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్, విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ నందు నాయక్, లైనమన్ బాలనర్సింహా, రాజు పాల్గొన్నారు.

# పశుసంపద ఆరోగ్యానికి ప్రభుత్వ చొరవ



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):**

ప్రభుత్వం చేపట్టిన గొర్రెలు, మేకల్లో ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా భూదాన్ పోచంపల్లి మండలంలోని కనుముక్కుల, దంతుర్ గ్రామంలో నట్టల నివారణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా 1160 గొర్రెలకు, 105 మేకలకు నట్టల నివారణ మందులు అందజేశారు. గ్రామ సర్పంచ్ చుక్క శోభ శంకర్, గోరుగంటి సువర్ణ రవీందర్ మాట్లాడుతూ పశుసంపద ఆరోగ్యానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెలకాపరుల సంఘం అధ్యక్షుడు పాక రమేష్ యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, మండల పశువైద్యాధికారి డా. శ్రీనివాసుతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 150 మంది పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



**ఆలేరు డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో యాక్షన్ ఏయిడు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శివలింగం, కవిత ,మాధవి గార్ల ఆధ్వర్యంలో 150 మంది స్కూల్ విద్యార్థులకు మంగళవారం బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ ,ఉప సర్పంచ్ భూ పెల్లి అక్షయ రాజు హాజరై వారి చేతుల మీదుగా బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రవి, గ్రామస్తులు పాండు ,మధు, గణేష్ ,నరేష్, బాబు, శేఖర్ ,గణేష్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి .. బట్టుపల్లి అనురాధ



**ఆలేరు డిసెంబర్ 30 ప్రజా జ్యోతి**

14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని మహాసభలు కరపత్రాన్ని ఆలేరు మండల కేంద్రం లో కాటమయ్య నగర్ లో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మహిళలతో కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం మాట్లాడారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు చంద్రకళ, మొరిగాడి స్వరూప, ఘనగాని భాగ్యమ్మ ,ఉమా, రాజమ్మ ,ఉమా, పద్మ ,పద్మ ,సత్యలక్ష్మి ,లతా తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి చేసిన ఆర్క మిత్ర ఫౌండేషన్

ప్రజాజ్యోతి (డిసెంబర్ 30):అర్కమిత్ర ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ బొమ్మ వెంకటేష్ జన్మదినం సందర్బంగా బీబీనగర్ మండలంలోని అన్నంపట్ల గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల పిల్లలకు నోట్ బుక్స్, అరటిపండ్లు పంపిణి చేశారు,విద్యార్థులు అర్కమిత్ర ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అన్నంపట్ల గ్రామ జి పి ఓ బాలమణి, అన్నంపట్ల సర్పంచ్ రావుల రాజు, ఉపసర్పంచ్ కసగోని నవనిత-భాస్కర గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.



# పౌర హక్కులను కాపాడాల్సిన మన బాధ్యత. కేశవాపురం సర్పంచ్ గోసుల రాజేష్.



**నడిగూడెం , డిసెంబర్ 30, ప్రజా జ్యోతి**

పౌర హక్కులకు భంగం కలిగించ కుండా కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేశవాపురం సర్పంచ్ గోసుల రాజేష్ అన్నారు. మంగళవారం మండలంలోని కేశవాపురం గ్రామంలో పౌర హక్కులపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో సంఘ బంధం కార్యాలయానికి గాను స్థలాన్ని కేటాయిస్తూ గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసిన కాఫీని సీసీ శ్రీనుకు అందజేశారు. అనంతరం ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గల అంగన్వాడీ, పాఠశాల భవనాలలో ఎవరైనా మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ గోపాలకృష్ణ, ఉప సర్పంచ్ కటికల పుల్లయ్య, పప్పుల ఉపేందర్, పప్పుల ఉమా, వీరబాబు, కర్ణాచారి, కలకండ మనోజ్, రెవిన్యూ సిబ్బందితోపాటు జిపిఓ, గ్రామపంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి, ఆశలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాంబినో కంపెనీ ని సందర్శించిన బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్

ప్రజాజ్యోతి (డిసెంబర్ 30)బీబీనగర్ పట్టణం కేంద్రంలోని బాంబినో కంపెనీ సందర్శించిన బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగాల విషయంలో స్థానిక



యువతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు,అలాగే ఈ కంపెనీ నుండి వచ్చే డ్రైనేజీ వాటర్ సమస్యను పరిష్కరించి పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కంపెనీ యజమాని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పంజాల ప్రవీణ్ గౌడ్, మంగ అశోక్, కట్ట వినోద్, సోమశివ, నెల్లుట్ల శ్రీశైలం, బుర్రి సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు ఆకుల రవీందర్, కాసుల మహేష్ గౌడ్, పిట్టల శ్రీనివాస్,రోడ్డ శీను, పాశం మైపాల్, కంపెనీ హెచ్ ఆర్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశంకి కమలాద్రి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవ ఆహ్వానం పత్రిక

నార్కట్ పల్లి, డిసెంబర్ 30 ( ప్రజా జ్యోతి): మండల పరిధిలోని షాపల్లి గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో సోమవారం నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. జనవరి 8 తేదీ వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలకు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంకి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు. బ్రహ్మోత్సవాలలో భాగంగా 29న స్వామి వారు కొండ పైకి వెళ్లడం,30 ప్రబంధ పారాయణం,31న హనుమంతు సేవ, జనవరి 1న అంకురార్పణ,2 న ధ్వజారోహణ,3 న కళ్యాణ మహోత్సవం,4 నా అశ్వ వాహన సేవ,5  బలిహరం, నిత్య హోమాలు,6 దివ్య విమాన రథోత్సవం, దోపోత్సవం,7న పుష్ప



యాగము, ఏకాంత సేవ,8 న శ్రీ స్వామి వారు గ్రామంలోకి వేంచేయుట, డోలోత్సవము కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అర్చకులు కారంపూడి నరసింహాచార్యులు తెలిపారు.

# మండల ప్రజల భద్రత పోలీస్ శాఖ లక్ష్యం. ఎస్సై అజయ్ కుమార్.

**నడిగూడెం , డిసెంబర్ 30 ,ప్రజా జ్యోతి**



సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశానుసారం బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి మండల వ్యాప్తంగా వాహనాల తనిఖీ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ థర్టీ ఫస్ట్ సందర్భంగా యువత మద్యం సేవించి రోడ్లపై అతివేగంగా డ్రైవింగ్ చేసిన, ద్విచక్ర వాహనంపై ముగ్గురు ఉన్న, ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తీసి గట్టి శబ్దాలు చేసిన, మద్యం తాగి వాహనం నడిపిన కఠిన చర్యలు ఉంటాయని, వెహికల్ సీజ్ చేస్తామని తెలిపారు. అదేవిధంగా మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులకు చర్యలు ఉంటాయని, థర్టీ ఫస్ట్ సందర్భంగా బాణాసంచా కాల్చడం లాంటివి, మరియు రోడ్లపై కేకులు కోసిన చట్ట రిత్య చర్యలు ఉంటాయని తెలిపారు.

# కోదండరాముని సన్నిధిలో ముక్కోటి వైభవం

**భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి వేడుకలు**

**ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు**

**అర్చకులు శ్రీపాద శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**

**నాగార్జునసాగర్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి**



నాగార్జునసాగర్ శ్రీ కోదండ రామస్వామి దేవాలయం లో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులతో కిక్కిరిసిపోయింది,మంగళవారం తెల్లవారుజాము నుంచే ఆలయంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది, ముక్కోటి ఏకాదశి వేడుకలను పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపాద శాస్త్రి స్వామివారికి విశేష అలంకరణలు,పూజా కార్యక్రమాలు అత్యంత



వైభవంగా నిర్వహించారు, ఏడాదికి ఒక్కసారి మాత్రమే లభించే ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు వేకువజామునే చలిని సైతం లెక్కచేయకుండా ఆలయానికి పెద్ద ఎత్తున పోటెత్తారు,ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీపాద శాస్త్రి మాట్లాడుతూ ముక్కోటి దేవతలు శ్రీమన్నారాయణుడిని దర్శించుకునే ఈ పవిత్ర వైకుంఠ ద్వారం ద్వారా స్వామిని దర్శించుకుంటే జన్మ ధన్యమవుతుంది,ఈ రోజున చేసే విష్ణు సహస్రనామ పారాయణం,ప్రత్యేక అర్చనలు ఎంతో పుణ్యాన్ని ఇస్తాయి.లోక శాంతి కోసం, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ శ్రీ కోదండ రామస్వామికి అభిషేకాలు,విశేష అర్చనలు నిర్వహించడం జరిగిందని అన్నారు,ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.

# కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

నార్కట్ పల్లి, డిసెంబర్ 30( ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలోని మాంద్ర శివారులో నార్ల గుట్టపై వేంచేసిన ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నరసింహచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొండ రమేష్ యాదవ్, కంచోజు సత్యనారాయణ, పున్న వెంకటేశం, బడుగు భద్రయ్య, గుంట్ల లక్ష్మమ్మ, ఏళ్ల సత్తమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి వేడుకలను



ఘనంగా నిర్వహించారు.శ్రీనివాసునికి ప్రీతికరమైన రోజుగా చెప్పుకునే ఈ రోజున ముక్కోటి దేవతలు వైకుంఠానికి ఉత్తర ద్వారం ద్వారా వెళ్లి శ్రీమన్నారాయణున్ని దర్శించుకొంటారని పురాణాల ద్వారా తెలుస్తుంది.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంతో పాటు వేణుగోపాలస్వామి వారి దేవాలయం, వేదాంత భజనమందిరం,గీతా మందిరం, విద్యానగర్ రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా దేవాలయాల్లో దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.వేకువజాము నుంచే స్వామివార్ల దర్శనానికి భక్తులు బారులు తీరారు.వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రత్యేకంగా 7 గోపురాలను,ద్వారాలను ఏర్పాటు చేశారు.ఆ ద్వారంలా ద్వారా భక్తులు గోవిందున్ని వైకుంఠ ప్రాప్తికై దర్శించుకున్నారు.స్వామి వారిని పలువురు ప్రముఖులు ప్రజా ప్రతినిధులు,అధికారులు,నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# పెరిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):ఐక్యంగా ఉంటూ కుల సంఘ పటిష్టతకు కృషి చేయడం అభినందనీయం అని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.సూర్యాపేట పట్టణ పెరిక సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం స్థానిక వైట్ హౌస్ లో ఆవిష్కరించి మాట్లాడారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన పెరిక సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర తొలి క్యాలెండర్ తాను ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. పెరిక కులస్తులు ఒకరిపై ఆధారపడకుండా జీవితంలో స్వశక్తితో పైకి వస్తారన్నారు. పెరిక కులస్తులంతా ఐక్యంగా ఉంటూ సంఘ కార్యక్రమాలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో పెరిక భవన నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోపాటు, ఎంపీ రఘువీర్ రెడ్డి తో మాట్లాడి ప్రత్యేక నిధులు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు.కులస్తులంతా ఐక్యంగా ఉండి అందరి సహకారంతో భవన నిర్మాణం పూర్తి చేసుకుని ఆదర్శంగా ఉండాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఎలాంటి అవసరం వచ్చిన తనను సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెరిక సంఘం రాష్ట్ర డాక్టర్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ మిన్న రామకృష్ణ, పట్టణ పెరిక సంఘం అధ్యక్షులు పత్తిపాక వేణుధర్, గౌరవ అధ్యక్షులు బందు వీరయ్య, సహ అధ్యక్షులు యర్రంశెట్టి రామలింగయ్య, ప్రధాన కార్యదర్శి పోతురాజు నరసయ్య, కోశాధికారి సోమిశెట్టి లింగయ్య, సంయుక్త కార్యదర్శి నెట్టె కిరణ్ కుమార్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బందు శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల రాంబాబు, పట్టణ ప్రచార కార్యదర్శి దేవరగట్ల సతీష్ తో పాటు కుల ప్రముఖులు రామినేని శ్రీనివాస్, దొంగరి నాగేశ్వరరావు, కోటేశ్వర రావు, బాల్తు శ్రీనివాస్, సుంకరి లింగమూర్తి, తొగరు మల్లికార్జున్, కరుణాకర్, బాసాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదవాడికి ఒక వరం

**శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి రుణపడి ఉంటాను అన్న బాధ్యత కుటుంబం**

**మునుగోడు, డిసెంబర్,30,( ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని నడింపల్లి శ్రీనివాస్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు తమ పరిస్థితిని



మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ కలవడం జరిగింది వెంటనే స్పందించి బాధితుడు కి ఆపరేషన్ కావాల్సిన 250 ,000 ఎల్ఓసి నీ సీఎం సహాయనిధి నుండి మంజూరు చేయించారు ఈ రోజున పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వారి ఇంటికి వెళ్లి ఎల్ ఓ సి ని బాధితుడికి అందించడం జరిగింది. బాధితుడు కుటుంబ మాట్లాడుతూ మాకు చేసిన సహాయానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి జన్మంత రుణపడి ఉంటామని తెలియజేశారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న , మాజీ ఎంపీటీసీ జిట్టగోని యాదయ్య ,కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగర్ల లింగస్వామి పందుల నరసింహ మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి అన్వర్ పందుల మల్లేష్ వార్డ్ మెంబర్లు పందుల గంగాధర్ పందుల ప్రియాంక లింగస్వామి బీసం గంగరాజు అబ్బరబోయిన బాలకృష్ణ పందుల రంజిత్ పందుల అశోక్ చిలువేరు సుదర్శన్ రేవెల్లి సైదులు గ్రేగోరి దుబ్బ ప్రభాకర్ దుబ్బ రవి కట్ట రాజు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు.. ఎస్సై చిరంజీవి

**నాగారం డిసెంబర్ 30 ప్రజా జ్యోతి.**

నాగారం మండలం సూర్యాపేట జిల్లా నాగారం సర్కిల్ పరిధిలోని నాగారం పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం మండలం ప్రజలకు న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని నాగారం ఎస్ఐ . చిరంజీవి అని అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ నర్సింహ,డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నాగారం పోలీస్ స్టేషన్ కార్యాలయం లో పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ మండల ప్రజలు న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు.చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేడుకలను కుటుంబ సమేతంగా ఇళ్లలోనే ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులు, రోడ్లపై వెళ్తున్న వారిని ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటే వెంటనే చర్యలు తీసుకుంటామని అని అన్నారు.



# పోచంపల్లిలో ఘనంగా ముక్కోటి వైభవం

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)**







మండలంలో ముక్కోటి వైభవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం, మార్కండేయ దేవస్థానం, ముక్తాపూర్ లోని శ్రీ చెన్నకేశవ దేవస్థానం, కనుముక్కులలోని శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మంగళవారం తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ నెలకొంది.ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి విశేష అలంకరణలు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఏడాదికి ఒక్కసారి మాత్రమే లభించే ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు వేకువజామునే చలిని లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని పుణ్యఫలాలు పొందారు.

## గడ్డిపల్లి కెవికెలో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు

గరిడేపల్లి,డిసెంబర్ 30,(ప్రజా జ్యోతి):

సేంద్రియ వ్యవసాయం పై షెడ్యూల్డ్ (ఎస్సీ) కులాలకు చెందిన అభ్యర్థుల నుంచి ఉచిత శిక్షణ అందించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు గడ్డిపల్లి కే.వి.కే సీనియర్ సైంటిస్ట్, హెడ్ ఇన్చార్జ్ డి. నరేష్ తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రంలో హైదరాబాద్ కు చెందిన నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నారమ్) ఆర్థిక సహకారంతో జనవరి 5 నుంచి 9 వ తేదీ వరకు 40 మంది షెడ్యూల్డ్ (%ూజ%) కులాల యువతకు, రైతులకు సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన షెడ్యూల్డ్ కులాల యువకులు, రైతులు మీ పేరు, గ్రామం,ఆధార్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రాన్ని జతపరిచి తమ పేర్లను నేరుగా కే.వి.కే.నందు నమోదు చేసుకోవాలని కోరారు. రైతులకు భోజనం,రవాణా చార్జీల సదుపాయం కలదన్నారు.రైతులు ఆధార్ కార్డు,పట్టా పాసు బుక్ జీరాక్స్ కాపీలను జత పరుస్తూ తమ పేరును మృత్తిక శాస్త్రవేత్త ఏ కిరణ్ సెల్: 7893989055 నెంబర్కు సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మీలా రవిశంకర్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు ఏఐసిసి నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి ని మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో సుధాకర్ పివిసి అధినేత మీలా సత్యనారాయణ మనవడు మీలా రవిశంకర్ మర్యాద పూర్వకము గా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్,డైరీ అందజేశారు.వారి వెంట సుధా బ్యాంకు వైస్ ఛైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్ లు ఉన్నారు.



# పట్టణ సమస్యల పరిష్కారానికై సీపీఎం పోరుబాట

## జనవరి 2 నుండి 6 వరకు నిర్వహణ

## సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):**

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జనవరి 2 నుండి 6 వరకు సీపీఎం పోరుబాట నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.మంగళవారం సూర్యాపేట పట్టణంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో నిర్వహించిన ఆ పార్టీ వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్ బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గం
రద్దయి నెలలు గడుస్తున్న ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు రోజురోజుకు పేరుకు పోతున్నాయని అన్నారు.పట్టణంలో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పోరుబాటను నిర్వహిస్తుందన్నారు.సూర్యాపేట పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో రోడ్లను మొత్తం పగలగొట్టి పైప్ లైన్ వేసి కొత్త రోడ్లు వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,తక్షణమే స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న అదనపు కలెక్టర్ జోక్యం చేసుకొని వెంటనే రోడ్ల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.తక్షణమే అధికారులు రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు. శాస్త్రీయ పద్ధతిలో వార్డుల విభజన చేపట్టాలన్నారు.ఏ ఏరియాలో ఉన్న వాళ్లకు ఆ ఏరియాలో ఉండే విధంగా చూడాలన్నారు.గతంలో అధికారులు అస్తవ్యస్తంగా వార్డులను విభజించారని, ఇప్పుడైనా ప్రభుత్వం అధికారులు శాస్త్రీయ పద్ధతులలో వార్డులను విభజించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు వాగ్దానాలన్నింటినీ అమలు చేయాలని పేర్కొన్నారు.సూర్యాపేట పట్టణంలో వేలాదిమంది ఇంటి స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని



కోరారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై జనవరి 7న సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.సీపీఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి,మట్టిపెల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్,మేకనబోయిన శేఖర్, కొప్పుల రజిత, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి పిండిగ నాగమణి పాల్గొన్నారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి



**నాగార్జునసాగర్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి**



నందికొండ మునిసిపాలిటీ నాగార్జునసాగర్ లో మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా వైష్ణవ దేవాలయాలలో ఉత్తర ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేశారు.హిల్ కాలనీలోని రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఏకాదశి సందర్భంగా జ్యోతులతో ప్రదక్షణలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు రాధాకృష్ణమాచార్యులు,రామానుజా చార్యులు,వెంకటాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కిషోర్ బాబు,కృష్ణ,రాము దంపతులు పాల్గొన్నారు. ఏకాదశి సందర్భంగా నందికొండ మున్సిపాలిటీ ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో సాగర్ లోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దీంతోపాటు హిల్ కాలని కెనాల్స్ లోని ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో, మాధవస్వామి దేవాలయంలో,పైలాన్ కాలనీలోని కోదండ రామాలయంలో ఉత్తర ద్వారా దర్శన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# జర్నలిస్టుల పాదయాత్రను జయప్రదం చేయాలి

## టీఎస్ జెఏ వ్యవస్థాపక అధ్యక్షులు కందుకూరి యాదగిరి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం నిర్మించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్ర జయప్రదం చేయాలని ఆ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కందుకూరి యాదగిరి అన్నారు.జనవరి 5న జిల్లా కేంద్రంలోని కోర్టు భవనము నుండి కొత్త బస్టాండ్ వరకు పాదయాత్రను చేపట్టనున్నట్లు తెలిపారు.మంగళవారం జిల్లా కేంద్రంలో అసోసియేషన్ నాయకులతో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఎంతో చరిత్ర కలిగిన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు నిలువ నీడ లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పాత మిర్చి యార్డులో ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏర్పాటు చేయాలని



కోరారు.తమ పాదయాత్రకు మద్దతు తెలపాల్సిందిగా ఇతర జర్నలిస్టు యూనియన్ లను కోరారు.సమస్యలు పరిష్కరించుకునేందుకు యూనియన్లకు అతీతంగా అందరూ కలిసి రావాలని కోరారు.సంఘ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు దుస్స చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుంటి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు దేశగాని వెంకట్ గౌడ్, సూర్యాపేట నియోజకవర్గ నాయకులు తాప్సి అనిల్, అసోసియేషన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు దేవాలయాలతో సమానం:బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్

ప్రజాజ్యోతి (డిసెంబర్ 31):బీబీనగర్ మండల కేంద్రంలో ఈరోజు గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాలను పరిశీలించిన సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు లైబ్రరీలోని వివిధ విభాగాలను, అక్కడ అందుబాటులో ఉన్న పుస్తకాలను మరియు దినపత్రికలను పరిశీలించారు.?ముఖ్యంగా విద్యార్థులకు మరియు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు పుస్తకాలు ఏర్పాటు చేస్తాన్నారు, అనంతరం వారు నేటి డిజిటల్ యుగంలో కూడా పుస్తకపాఠం గ్రంథాలయాలు దేవాలయాలతో సమానం, ఎందుకంటే అవి జ్ఞానాన్నిచ్చే పవిత్ర స్థలాలు, పుస్తకాలు దైవ స్వరూపాలు, లైబ్రరీలు జ్ఞాన దేవాలయాలని, గొప్ప వ్యక్తులు, పత్రికలు, ప్రముఖులు కూడా గ్రంథాలయాలను దేవాలయాలతో పోల్చారు, ఇవి మన సంస్కృతిని, చరిత్రను, సాహిత్యాన్ని భద్రపరుస్తూ భవిష్యత్ తరాలకు అందిస్తాయి అని అన్నారు.
యువత సెల్ ఫోన్లకు పరిమితం కాకుండా, లైబ్రరీలను సందర్శించి తమ మేధస్సును పెంపొందించుకోవాలని వారు కోరారు.?ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నెల్లూట్ల శ్రీశైలం, సోమా శివ, కాంగ్రెస్ నాయకులు రొడ్డ శ్రీను, లైబ్రరీ సిబ్బంది, స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ప్రధాన రహదారిపై ఆక్రమణల తొలగింపు

**హాలియా,డిసెంబర్30(ప్రజా జ్యోతి)**

హాలియా పట్టణంలోని ట్రాఫిక్ కు అంతరాయంగా మారుతున్న అక్రమణ జాతీయ ప్రధాన రహదారుల వెంట ప్రధాన డ్రైనేజీ పై ఉన్న ఆక్రమణలను మంగళవారం హాలియా పోలీసులు మున్సిపాలిటీ పరిధిలో తొలగించారు.ఫుట్ పాత్ పై ఆక్రమణల నేపథ్యంలో హాలియా పోలీసులు ఇప్పటికే పలుమార్లు వ్యాపారులకు సూచనలు చేసినప్పటికీ వ్యాపారులు ఫుట్ పాత్ పై ఆక్రమణలు తొలగించక పోవడంతో పోలీసులు చర్యలు చేపట్టారు.హాలియా ఎస్ఐ బండి సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ,దేవరకొండ, నాగార్జునసాగర్ ప్రధాన రహదారుల వెంట పలు ఆక్రమణలు తొలగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుట్ పాత్ పై ఆక్రమణలు చేపట్టడం ద్వారా పాదచారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని,ఆక్రమణలు చేస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, వాహన తనిఖీలు ముమ్మరం... ఎస్సై చలిగంటి నరేష్

**గరిడేపల్లి,డిసెంబర్ 30(ప్రజా జ్యోతి):**

మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై చలిగంటి నరేష్ హెచ్చరించారు.2025



డిసెంబర్ 31 మరియు 2026 జనవరి 01 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గరిడేపల్లి మండల వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు,వాహన తనిఖీలు ముమ్మారంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ తనిఖీలలో కొందరు వాహనదారులు పోలీసులతో వాగ్వాదానికి దిగుతూ "మా నాన్న ఎవరో తెలుసా?, మా అంకుల్ ఎవరో తెలుసా?"మా గ్రౌండ్ తెలుసా అంటూ ఇటువంటి బెదిరింపులకు పాల్పడినట్లయితే పోలీసులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. చట్టం అందరికీ సమానమే అని అన్నారు.ప్రతి ఒక్కరూ నూతన సంవత్సర వేడుకలలో ఎలాంటి ప్రమాదాలు,ప్రాణనష్టం జరగకుండా పోలీసులు తీసుకునే చర్యలకు సహకరించాలని కోరారు.మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై కేసులు నమోదు చేసి,వాహనాలను సీజ్ చేస్తామని,ప్రజల ప్రాణ రక్షణ కోసమే ఈ తనిఖీలు నిర్వహిస్తు న్నామని ఎస్సై స్పష్టం చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే వాహనాలను సీజ్ చేయడమే కాకుండా,పది వేల రూపాయల జరిమానా,ఆరు నెలల జైలు శిక్ష కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు.ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి మద్యం సేవించి వాహనం నడపకుండా,ట్రాఫిక్ నిబంధనలు,పాటిస్తూ నూతన సంవత్సర వేడుకను సురక్షితంగా, ప్రశాంతంగా,ఆనందంగా, జరుపుకోవాలని కోరారు.

## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల పై తహసిల్దార్ సమీక్ష

తుంగతుర్తి, డిసెంబర్ 30,(ప్రజా జ్యోతి):

జనవరి 1నుండి నెల రోజులపాటు జరిగే జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని తుంగతుర్తి తాహాసిల్దార్ దయానందం అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని తాహాసిల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలిసి జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై అధికారులతో చర్చించారు. జనవరిలో విద్యార్థులు, ఉద్యోగులు, పలు సంస్థల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఎస్ఐ క్రాంతి కుమార్, ఎంపీఓ సందీప్ కుమార్, ఎంఈఓ బోయినీ లింగయ్య, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, తాహాసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఊరంతా వెదజల్లే పద్ధతిలోనే వరి సాగు...

**నిడమానూరు,డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):**

కాలానుగుణంగా వ్యవసాయంలో ఎప్పటికప్పుడు అనేక మార్పులు వస్తున్నాయి. ఇటీవలి కాలంలో వరి సాగులో ఖర్చులు పెరగడంతో పాటు కూలీల కొరత తీవ్రంగా ఉంది. దీంతో విత్తనాలు వేసే దగ్గర నుంచి ఎరువుల వాడకం, కలుపు తీయడం, పంట కోసే వరకు



ఒక్కో రైతు ఒక్కో విధంగా వ్యవసాయం చేస్తున్నారు. కానీ నల్లగొండ జిల్లా నిడమానూరు మండలంలోని మార్లగడ్డక్యాంపు గ్రామ రైతులు మాత్రం అందుకు భిన్నం. జిల్లాలో ఎక్కడా లేని విధంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో మార్లగడ్డక్యాంపు రైతులు వరి సాగు భిన్నంగా చేపట్టారు. దమ్ము చేసిన పొలంలో మొలకెత్తిన వరి విత్తనాలను నేరుగా చల్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు ఏకంగా ఊళ్లోని
రైతులంతా వెదజల్లే పద్ధతిలోనే వరి సాగు చేస్తున్నారు. రామాపురంలో బోర్లు, బావులు, సాగర్ ఎడమ కాల్వకు అనుబంధంగా నారేళ్లగూడ మేజర్ కాల్వ కింద సాగునీటి సౌకర్యం ఉంది. ఉన్న నీటి వనరులతో ఏకంగా ఆ ఊరంతా దాదాపు 1000 ఎకరాల్లో వెదజల్లే పద్ధతిలోనే వరి సాగు చేస్తున్నారు. ఈ విధానంలో వారం రోజుల ముందుగానే పంట కోతకు వస్తుందని, నారు పెంపకం, నారు పీకడం, నాట్లు వేసే పని ఉండదు కాబట్టి ఎకరానికి సాగు ఖర్చు రూ.2500 నుంచి రూ.3500 వరకు తగ్గుతుందని రైతులు చెబుతున్నారు. ఈ విధానంలో ఎకరానికి 10 నుంచి 12 కిలోల విత్తనం సరిపోతుంది. ఈ పద్ధతిలో కాండం ధృడంగా పెరుగుతుందని, రైతుకు ఇష్టమైన ఏ రకమైనా సాగు చేసుకోవచ్చని, నీటి యాజమాన్యం కూడా చాలా సులువు అని వ్యవసాయాధికారులు అంటున్నారు.

**-రెండున్నల్లోనూ వెదజల్లే పద్ధతిలో.. ఉమ్మడి సావిత్రి, రైతు, రాజన్నగూడెం**

రెండున్నర ఎకరాల్లో వరి సాగు చేపట్టాను. అది కూడా వెదజల్లే పద్ధతిలో నేరుగా వరి విత్తనాలు చల్లాను. దీంతో విత్తన మోతాదు, నారు పెంచే ఖర్చులు, నాట్లు వేసే ఖర్చులు తగ్గాయి. దాదాపు రూ.4500 వరకు ఆదా అయ్యాయి. కూలీల సమస్య కూడా లేదు.





**-వెదజల్లే పద్ధతి చాలా సులువు: నిడమానూరు మండల వ్యవసాయాధికారి ముని కృష్ణ**

రోజురోజుకూ వ్యవసాయంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు ముందుకు వెళ్లాం. దమ్ము చేసిన తర్వాత నేరుగా పొలంలో విత్తనాలు వెదజల్లడం వలన మొక్క ధృడంగా, ఆరోగ్యంగా పెరుగుతుంది. కూలీల సమస్యను కూడా అధిగమించవచ్చు. భిన్నంగా ఆలోచించిన నిడమానూరు మండలం మార్లగడ్డక్యాంపు గ్రామ రైతులు పెట్టుబడి ఖర్చులు తగ్గి కూలీల కొరత లేదంటున్న అన్నదాతలు పేర్కొంటున్నారు .

# లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ**

**నాంపల్లి, డిసెంబర్, 30 (ప్రజా జ్యోతి**

)బీలేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక వర్గ హక్కుల్ని కాలరాస్తూ,ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తూ, విద్యుత్ సవరణ చట్టం పేరుతో రైతులను, ప్రజలను మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వం పై సమరశీల ఐక్య ఉద్యమాలకు కార్మిక వర్గం, రైతాంగం సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మంగళవారం సిఐటియు నాంపల్లి మండల జనరల్ బాడీ సమావేశం ఎదుల్ల సునీత అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం, రైతాంగం వ్యవసాయ కార్మికులు ఐక్యంగా పోరాడాలి. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని విబిజి రామ్ జీ గా మార్చి పేదల పొట్ట కొట్టడానికి ప్రభుత్వం సిద్ధమైందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యుత్ సవరణ చట్టం 2025 ప్రకారం భవిష్యత్తులో విద్యుత్ రంగం ప్రైవేటుపరమై సబ్సిడీలు పోతాయని ప్రజలపై రైతులపై మరింత భారం పెరగనుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ,దేశంలో సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పనంగా అప్పజెప్తోందని అన్నారు. ఈ విధానాలపై కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త ప్రచార క్యాంపెయిన్ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య వివిధ యూనియన్ల నాయకులు రేవెల్లి యాదయ్య, యాదగిరి, ఏ వెంకటయ్య నరేష్,మరియమ్మ, కే లలిత శోభ,రేణుక, పి మోహన్ వెంకటయ్య నాగార్జున డి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

